ANDHRA BHOOMI Phones: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

అధికోత్పత్తికి
టి. ఎమ్. ఎఫ్. పంపులు
మరియు
సుకాంత మోటార్లు
వాడండి
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు
భూమాతా ఏజన్సీస్
141/7, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్-3
(NSA)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి • 111858

పొంగల్ అమ్మకంపైన
10% తగ్గింపు గలదు
ఆధునిక నమూనాలలో అందమైన "చీరెలు"
అన్ని రకాల స్త్రీల దుస్తుల వస్త్రాలు గలవు
లేడీస్ ఫేర్
ఆబిడ్స్ రోడ్, ఫోన్ 51765
(BAP)

సంపుటి 8 : సంచిక 101 * సికిందరాబాద్ 11-1-1968 గురువారం * 6 పేజీలు : 12 పైసలు

కాంగ్రెస్‌ను చైతన్యవంతం చేయడానికి శ్రీ నిజలింగప్ప పథకం

ప్రతిపక్షాలతో అవగాహనకు వీలుగా పార్లమెంటు సభలో అధ్యక్షోపన్యాసమిస్తూ వివరణ

దున్నే వానికి భూమి, వ్యవసాయానికి రుణాలు, రాష్ట్రాలకు హెచ్చు అధికారాలివ్వాలని సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

లాల్ బహదూర్ నగర్ (హైదరాబాద్) జనవరి 10

విద్యావంతులైన యువకులను ఆకర్షించేట్టుగా కాంగ్రెస్‌ను మరింత దృఢమైన, చైతన్యవంతమైన సంస్థగా రూపొందించడానికి సమగ్రమైన పథకాన్ని అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ కాంగ్రెస్ 71 వ మహాసభ అధ్యక్షోపన్యాసంలో వివరించారు.

నిర్మాణాత్మకమైన విజ్ఞాన నిత్య మాతనవత్వం పార్శ్వతలనే లక్షణాలను అలవరచుకొని పక్షంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు దేశసమైక్యతకు ప్రమాదకరంగా రాజకీయరంగంలో ఉత్పన్నమైన సవాలును కాంగ్రెస్ ఎదుర్కొనవలదని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య పోషణం పాలించే విషయంలో తన లక్ష్యాలను గురించి కాంగ్రెస్‌కు ప్రస్తుతం సరియైన అవగాహన లోపించింది.

కాంగ్రెస్ అస్థాయి నాయకులు నైతిక ప్రభుత్వపరంగా బాధ్యతగల నాయకులను జాతీయం చేయడంవంటి సమస్యలపై వివిధ ధోరణులతో [illegible]

కాంగ్రెస్ నాయకులలోని పాతతరం వారిలో కొందరు సమర్థులైన యువకులను పార్టీలోకి సమీకరించుకోవడం పట్ల విముఖంగా ఉన్నారు.

అధికారభాషా సవరణ బిల్లు విషయంలో ఉత్పన్నమైన కొన్ని వివాదాలను గురించి చర్చించడానికి అవకాశం ఉన్నదనితానీసమస్యమచేనట్లు కేంద్రంతో చర్చించగలనని శ్రీ నిజలింగప్ప అన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.

రాష్ట్రాలకు ఇతోధికంగా అధికా

(మిగతా 3వ పేజీలో

అత్యవసర పరిస్థితి రద్దు

న్యూఢిల్లీ జనవరి 10 (పి టి ఐ యు ఎన్ ఐ)

దేశంలో అత్యవసర పరిస్థితి నేటి మధ్యాహ్నం అంతమయినది.

అత్యవసర పరిస్థితిని రద్దుచేస్తూ జారీ చేసిన ఉత్తర్వుపై రాష్ట్రపతి జాకీర్ హుసేన్ నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు సంతకం చేస్తారు.

మన దేశంపై చైనా దాడిని పురస్కరించుకొని మన దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడినట్లు 1962 నవంబర్ అక్టోబర్ రెండవ తేదీనాడు ప్రకటించారు.

ఈ విధంగా మన దేశం మొత్తం ఐదు సంవత్సరాల రెండు నెలల 15 రోజులు అత్యవసరపరిస్థితిలో ఉన్నది ప్రపంచంలో ఏ ఇతర దేశంలో కూడా ఇంత కాలం అత్యవసర పరిస్థితి కొనసాగ లేదు.

కొనసాగిన అనుభవంలో ఒక వ్యక్తికి, పరోక్ష వ్యక్తిస్వాతంత్ర్య విచక్షణ మాత్రమే కాకుండా అందరికి సమ వంగా వర్తించేట్టుగా వ్యక్తులకు స్వతంత్ర రక్షణ కల్పిస్తూ సత్వవాక్యతకు రక్షణ కల్పిస్తూ

(మిగతా 6వ పేజీలో

కాంగ్రెస్ మహాసభ విషయ నిర్ణయ సంఘ సమావేశంలో మంగళవారంనాడు ప్రధాని ఇందిరాగాంధీ ప్రసంగించినప్పటి దృశ్యం. వేదికపై శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి అతుల్య ఘోష్, మొరార్జీ, చవాన్‌లను కూడా చూడవచ్చు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల వైరం లేదని ప్రధాని వివరణ

మహాసభ ప్రతినిధుల సమావేశంలో రాజకీయ తీర్మానంపై చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

లాల్ బహదూర్ నగర్, జనవరి 10

నేడిక్కడ ప్రారంభమైన కాంగ్రెస్ 71వ మహాసభను దేశరాజకీయ జీవనంలో పార్టీలోకి వచ్చిన పలుకుబడిని పునరుద్ధరించేందుకై కార్యక్రమం చేయడానికి వేదికగా నాయకులు రూపొందించారు.

14 నెలవ్యవధిలోనే రెండవ పర్యాయంగా హైదరాబాద్‌లో జరుగుతున్న కాంగ్రెస్ మహాసభలలో నాయకుల ప్రసంగాలలో పార్టీని తిరిగి పటిష్టంచేయడం జాతీయసమైక్యత పరిరక్షణ ప్రధానాంశాలుగా వ్యక్తమౌతున్నాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ప్రధానిఇందిరాగాంధీ ఉభయులు దేశవ్యాప్తంగా వేళ్ళుపాతుకొని ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్కటే సుస్థిరతను అనిచ్చిన పురోగతిని సాధించగలదని ఉద్ఘాటించారు.

మహాసభ ప్రారంభంలో వెనుకనై పున ఉన్న ప్రజాస్వామ్యం ముందుకు నెట్టుకురావడానికి యత్నించడంలో కొంత అయోమయం నెలకొనడం, త్వరలోనే పద్ధతులు చేయడం జరిగింది. విషయ నిర్ణయ సభ ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రవేశపెట్టగా శ్రీ బ్రహ్మానందరెడ్డి బలపరిచారు. నేటి సాయంత్రం సమావేశం నాయిదా పడేవరకు తీర్మానంపై చర్చ పూర్తి కాలేదు. రేపు ఉదయం 9-30 గంటలకు సమావేశం పునః ప్రారంభమౌతుంది.

కొన్ని రాష్ట్రాలలోని ఐక్య సంఘటన మంత్రివర్గాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగిస్తున్నాయని తీర్మానం మాటిగా ఆరోపిస్తున్నప్పటికీ కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల వ్యతిరేకత తమకు లేదని ప్రధాని అన్నారు.

ఆ రాష్ట్రాలకు కేంద్ర సహకారం సంపూర్ణంగా కొనసాగగలదని అయితే వారు అవసరమైన హానికరమైన విధానాలను అనుసరిస్తే వారిని తప్పక వ్యతిరేకించగలమని ప్రధాని హెచ్చరిక చేశారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలుగులో ప్రసంగిస్తూ నాలుగవ జనరల్ ఎన్నికలనుండి ఇప్పటివరకు రాజకీయ పరిస్థితిని సమీక్షించారు. ప్రతిపక్షాలు "అపవిత్ర కూటాల" ద్వారా అధికారంచేజిక్కించుకొని పరిపాలనలో అయోమయాన్ని, అరాచకత్వాన్ని సృష్టించాయని ఆయన అన్నారు.

శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రసంగిస్తూ, కాంగ్రెసేతర పార్టీల జాగ్రత్తలు ఎంతశుష్కమైనవో అవధరణలో తేలినదని అన్నారు.

రాజకీయ తీర్మానంపై విషయ నిర్ణయసభలోనే సమగ్రంగా చర్చ జరగడం. కార్యవర్గానికి పదుగురు సభ్యుల ఎన్నికపూర్తికావడంతో పార్టీ ప్రముఖులకు నేటి ప్రతినిధుల సమావేశంపట్ల ఆంతగా ఆసక్తి లేనట్లు కనిపించింది

రేపు మధ్యాహ్నానికల్లా సమావేశం పూర్తికావచ్చు.

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల నామినేషన్ నాయిదాపడే సూచన

లాల్ బహదూర్ నగర్ జనవరి 10 (యు.ఎన్.ఐ)

వర్కింగ్ కమిటీకి సభ్యుల నామినేషన్లను కాంగ్రెసు అధ్యక్షుడు ఈనెల మధ్యవరకు నాయిదావేసే సూచనలు ఉన్నాయి.

వర్కింగ్ కమిటీకి నేడు ఏడుగురు సభ్యులు ఎన్నికైనారు. మరో 18 మందిని శ్రీ నిజలింగప్ప నామినేట్ చేయవలసి ఉంటుంది ఈ 18 పేర్లను ఆయన రేపో, ఆ మర్నాడో ప్రకటిస్తారని మొదట అంచనా వేశారు. కాని మైసూర్‌లో ఆయనకు వేరేపనులు ఉన్నందున ఈనెల మూడవవారం వరకు నాయిదావేసే సూచనలు ఉన్నాయి మైసూర్‌లో సమగుణం పట్టవేసే కార్యక్రమాన్ని చూడటానికి ఆయన 18వ తేదీన మైసూర్ వెళ్ళారు.

జనవరి 15 నాటికో 14 నాటికో ఆయన ఢిల్లీ చేరుకొంటారు. అప్పటికి జాబితా సిద్ధం కావచ్చు. ఇప్పుడు ఉన్నవారిలో చాలామంది అందరూ కొత్త వర్కింగ్ కమిటీలో ఉండవచ్చు. కొత్తగా చేర్చుకోబోయే వారిలో శ్రీయుతులు ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్, పి. వెంకటసుబ్బయ్య ఎస్. డి. మిశ్రా, లలిత్ సేన్. ఆర్. ఎస్. పాండే పేర్లు వినబడుతున్నాయి.

తెలుగు ఉపోద్ఘాతం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు తమ అధ్యక్షోపన్యాసాన్ని తెలుగులో [illegible] ఆశ్చర్యపరచారు.

ప్రసంగమంతా తెలుగులోనే చదవాలని ఉన్నా తెలుగుభాష సరిగారాదు గనుక ఉపోద్ఘాతాన్ని మాత్రం తెలుగులో చెప్పి ప్రసంగాన్ని ఇంగ్లీషులో కొనసాగిస్తానని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కొన్ని రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ఐక్యసంఘటనల ప్రభుత్వాలు కాంగ్రెస్‌కు 'విరోధమైన ప్రత్యామ్నాయం" కాదని రుజువైనదనీ ఈమధ్య మంత్రివర్గాల పాలనలో శాంతిభద్రతలు లోపించాయనీ. "సవిధంగానైనా కావచ్చు" వాటిని పునరుద్ధరించితీరాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఉద్ఘాటించారు

కాంగ్రెస్‌లో ఈ దిగువ పేర్కొన్న బాధ్యతలు పాలు ఉన్నట్లు ఆయన ఒప్పుకున్నారు:-

ప్రజాస్వామ్య పోషణం సాధనపై భువనేశ్వర్ మహాసభలో ఆమోదించిన తీర్మానంఅమలుకు కాంగ్రెస్ ఇంతవరకు చెప్పుకోతగిన యత్నాలేమీ చేయలేదు

ప్రజాస్వామ్య పోషణం పాలించే విషయంలో తన లక్ష్యాలను గురించి కాంగ్రెస్‌కు ప్రస్తుతం సరియైన అవగాహన లోపించింది.

కోయ్నా ప్రాంతంలో స్వల్ప భూప్రకంపనం

బొంబాయి, జనవరి 8 (యు ఎన్ ఐ)

నేటి ఉదయం 7-30లో ఆంతమైన గత 24 గంటలలోను కొయ్నా ప్రాంతంలో తిరిగి భూప్రకంపం సంభవించినట్లు కొలాబా కేంద్రం రికార్డుచేసినది

ప్రజా సౌస్వామిక వ్యవస్థ పరిరక్షణకు కృషి

కాంగ్రెస్ మహాసభల ప్రతినిధులకు స్వాగతమిస్తూ పి. సి. సి. అధ్యక్షుడు కాకాని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

లాల్ బహదూర్ నగర్ జనవరి 10

ప్రజాస్వామ్యానికి వివిధ వైకల్యాలు వ్యాఖ్యానాలు చేస్తూ విధ్వంసక చర్యలకు పాల్పడజూస్తున్న పార్టీలయత్నాలను సమ్ము చేయడం అవసరమని పి. సి. సి అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమనే పవిత్ర కర్తవ్యాన్ని కాంగ్రెస్ నిర్వహించాలని జాతీయ కాంగ్రెస్ 71 వ మహాసభల సందర్భంలో స్వాగతం చెపుతూ శ్రీ కాకాని అన్నారు

శ్రీ కాకాని వెంకట రత్నం తమ స్వాగతోపన్యాసంలో ఇంకా ఇలా పేర్కొన్నారు -

జీవనాహినియైన నదీమతల్లినిపోలిన మన ప్రియతమ కాంగ్రెస్ సంస్థకు-ప్రప్రథమ చరణాంజలి కాంగ్రెస్ మహాసంస్థ నేడిక్కడ మూర్తీభవించి. మహత్తర స్ఫూర్తినిస్తున్న శుభ సమయములో, సౌరభాన్ని చిందుతున్న

(మిగతా 3వ పేజీలో

కొఠారి కమిషన్ సిఫార్సులకు హర్యానా ప్రభుత్వ ఆమోదం

చండీగఢ్, జనవరి 10 (యు ఎన్.ఐ)

కొఠారి కమిషన్ సిఫార్సులను హర్యానా ప్రభుత్వం ఆమోదించింది. ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్ళను తదనుగుణంగా సవరించింది కొత్త వేతనాలు డిసెంబర్ 1 నుండే అమలులోకి వస్తాయి.

పొంగల్‌కు, వివాహాలకు
కొత్త స్టాకు ఇప్పుడే వచ్చింది
అందమైన చీరెలు
బనారస్, కటాన్ సిల్క్, బ్రాకెడ్, బెంగుళూరు సిల్క్ చీరెలు, రివర్సబుల్ సాటిన్ ప్యూర్ చినన్ ప్రింటెడ్, ఎంబ్రాయిడర్స్, టస్సర్ సిల్క్, రాపిల్క్ ప్రింటెడ్ సిల్క్
ఫ్యాషన్స్
పార్క్‌లేన్, ఫోన్ : 72258, సికింద్రాబాద్
(A.A.)

కాంగ్రెస్ మహాసభల డెలిగేట్లు
మీ గృహాలకు తిరిగి వెళ్ళేటప్పుడు
పొంగల్ పండుగకు కొనండి:
లోమ, టార్లన్, సిల్క్‌లెన్, అస్సామ్ ప్యూర్ సిల్క్, టాప్‌కాండ్, తేలాలేన్, నైలాన్ జరీన్ చీరెలు
అందమైన రంగులు, అధునాతనమైన నమూనాలకు,
దయచేయండి:-
క్వీన్స్ సిల్క్ ప్యాలెస్
(సిల్కు, నూలు, దుస్తుల వస్త్రాలలో ప్రత్యేకత గలవారు)
117-మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్-ఫోన్: 75606
(KHAN & SONS)

నేడు ఉ॥ 10-30కు బహ్మాండమైన పిడుదుల
ఎల్లప్పుడు మహోజ్వల చిత్రాలు తీసే విజయా ప్రొడక్షన్స్ వారు సమర్పిస్తున్న
అత్యుత్తమ కళాఖండం

విజయా వారి
ఉమా చండీ గౌరీ శంకరులకథ
నిర్మాత-దర్శకుడు: కే. వి. రెడ్డి B.Sc., (ఆనర్స్)
ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, ఛాయాదేవి, పద్మనాభం, బాలకృష్ణ, ముక్కామల
కమల్ - హైదరాబాద్ రీగల్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్
రోజూ 4 ఆటలు : ఉ॥ 10-30, 2-15, 6-00, 9-30
లక్ష్మి - వరంగల్ శ్రీనివాస్ - ఖమ్మం తదుపరి మార్పు : అశోక్ - నిజామాబాద్
— విజయరిలీజ్

ఆంధ్రభూమి
గురువారం, 11 జనవరి 68

నూతన అధ్యక్షుని ప్రసంగ సారాంశం

కాంగ్రెస్ పార్టీ నూతన అధినేత శ్రీ సిద్దవనహాలి నిజలింగప్ప 71వ కాంగ్రెస్ మహాసభలో చేసిన అధ్యక్షోపన్యాసంలో తమకున్న పరిమితులకులోబడి పార్టీ బలహీనతల గురించి చెప్పవలసినవన్నీ చెప్పారు ఆయన ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు గనుక తమ పార్టీ ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న విపరీత పోకడల గురించి అంతకుమించి చెప్పడానికి వీలు లేదు ప్రతి రాజకీయ వాది తన పార్టీ ప్రయోజనాలను కాపాడుకోక తప్పదు ఆ మేరకు పక్షపాతబుద్ధి ప్రదర్శించడం తప్పనిసరి.

ఆ పరిధికి లోబడి శ్రీ నిజలింగప్పగారు పార్టీని ఎదుర్కొంటున్న సమస్యల గురించి తమ అభిప్రాయాలను ధైర్యంగా ప్రకటించారు నిజం బాధాకరంగా ఉంటుంది బాధ పడటం ఎవరికీ ఇష్టంగా ఉండదు అందుచేత నిజలింగప్ప పార్టీ బలహీనతల గురించి తమ ప్రసంగంలో పేర్కొన్నప్పటికి ఎవరినీ నొప్పించకుండా అక్కడితో వదిలేశారు పార్టీ సభ్యులకు ఆయన కొన్ని హెచ్చరికలు చేశారు కాని అదే సమయంలో వారు బాధపడకుండా ఉండటానికవి సంజాయిషీలు కోడించారు

శ్రీ నిజలింగప్పగారి ఉపన్యాసంలో కొత్త విషయమేమీ లేదు ఉండటానికి వీలుకూడాలేదు. ఈ నాడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలేమిటో అందరికీ తెలుసు. వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్నత పీఠాలు అలంకరించిన నాయకులపై ఉన్నదని కూడా తెలుసు ఆ నాయకులు ఆలోచనా పరులై దక్షతతో వ్యవహరించనట్లయితే శ్రీ నిజలింగప్ప గారు చేయగలిగిదేమీలేదు

కాంగ్రెస్ పార్టీలో ప్రధానమైన లోపాలను గురించి శ్రీ నిజలింగప్ప స్థూలంగా పేర్కొన్నారు "ప్రజాస్వామ్య సోపలిజాన్ని" భువనేశ్వర్ లో పార్టీ తన లక్ష్యంగా నిర్ణయంగైకొన్నప్పటికీ దానిని అమలు పరచడానికి చెప్పుకోతగినకృషి జరగలేదని అన్నారు లక్ష్యమే అస్పష్టంగా ఉన్నప్పుడు దాన్ని సాధించడానికి ప్రయత్నించడం ఎలాగూ సాధ్యపడదు

లక్ష్యాలలో అస్పష్టత గురించికూడా ఆయన పేర్కొన్నారు పార్టీ లక్ష్యమేమిటో నాయకులకే తెలియదు అందుచేత స్పష్టంగా, నిర్దిష్టంగా చెప్పమని వారిని అగడంకూడా న్యాయంకాదు అస్పష్టమైన అల పనలను మాత్రమే వారు చేయగలరు అలాపనలను నిర్దిష్టంగా నిర్వచించారనడంలో అర్థం లేదు. ప్రజాస్వామ్య సోపలిజం అన్న మాటతో వైరుధ్యం ఉన్నది ప్రజాస్వామ్యానికి సోపలిజానికి పడదు ఆ రెంటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలి. ఆ రెండూ పరస్పరం కలవడానికి వీలులేనివి, వాటిని కలిపి మాటాడినప్పుడు ఆ రెంటిలో ఏకక్కదాన్ని గురించికూడా సరిగా తెలియని వ్యక్తులకు అందమైన ఊహలు అనేకం కలుగవచ్చు అంతకుమించి సాధించగలిగిన దేమీఉండదు.

కొంతమంది ప్రైవేట్ వ్యాపారులు జాతీయ పనరులన్నిటినీ చేజిక్కించుకోవడం జరగదని, ప్రభుత్వమే ఆ పని చేసినప్పుడు జనసామాన్యానికి కలిగే ప్రయోజనమేమీ ఉండదు. తనది కాదన్నప్పుడు ఎవరిదైనా ఒకటే

ఉన్నతశ్రేణి నాయకులకూడా వివిధ సమస్యపై పరస్పర విరుద్ధంగా మాటాడటమనే అవాంఛనీయమైన ధోరణి గురించి కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రస్తావించారు కాని మాజీ సంస్థానాధీశులనుండి సిరుపేదవరకు విభిన్న ఆర్థిక వర్గాలకు చెందిన వ్యక్తులు విభిన్న రాజకీయ మత విశ్వాసాలకల వ్యక్తులు పార్టీలో సభ్యులుగా ఉండటానికి వీలున్నప్పుడు పరస్పరవిరుద్ధమైన అభిప్రాయాలు వెలడికాక తప్పదు రాజకీయ తీర్మానం పైన. ఆర్థిక పరిస్థితి గురించిన ప్రకట పైన చర్చ జరుగుతున్నప్పుడు కూడా ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు ఏ మాత్రం శ్రద్ధ చూపలేదు వర్కింగ్ కమిటీ ఎన్నికలలో వోట్ల కోసం ప్రచారం చేయడంలోనే వారు నిమగ్నులై ఉన్నారు

వారికి రాజకీయ అస్థిరత గురించి తొందరలేదు ఆర్థిక పరిస్థితిపట్ల ఆందోళనలేదు వర్కింగ్ కమిటీలో తమకు ఇష్టమైనవారికి సభ్యత్వం లభించినటయితే వారికి ఏదెటాపోయినా అనవసరం కనీసం యువతిరం వారైనా ఉత్సాహం ప్రదర్శించడంలేదు ఇరుగారాల పరిస్థితి నిరాశాకరంగానే ఉన్నది.

శ్రీ నిజలింగప్పగారు కొన్ని సూచనలకూడా చేశారు రాష్ట్రాలకు ఇతోధికధనరులు కల్పించే ఇతోధిక అధికారాలను కూడా ఇవ్వాలని ఆయన సూచించారు దున్నేవానికిభూమిపై యాజమాన్య హక్కులను యేడాదిలోగా కల్పించాలన్నారు తక్కువ వడ్డీపై అవసరానికి పనికివచ్చే విధంగా తగు సమయంలో రుణ సౌకర్యం సమకూర్చడానికి గాను వ్యవసాయాన్ని పరిశ్రమగా ప్రకటించాలన్నారు భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను కేంద్రమే వహించాలనికూడా సూచించారు

ఈ సలహాలన్నీ మంచివే కాని వీటిని ఇదివరకు ఎన్నోసార్లు విన్నాము

ఈ మహాసభలో సాధించిన దేమిటి అన్న విషయం సభలు సమాప్తమైన తర్వాత ఆలోచిద్దాం కాని అలంకరణకు సంబంధించిన ఆడంబరంతప్ప ఈ మహాసభలో పరిశీలనకు వచ్చిన ఏకైక అధికార తీర్మానం ఉండటానికి సదీర్ఘంగా ఉన్నా నిర్దరకమైనది ఆర్థిక పరిస్థితిపై వెలువడిన ఒక ప్రకటన వాస్తవికతతో సంబంధంలేక అశ్చర్య జనకంగా ఉన్నది ఈ స్థితిలో నూతనాధ్యక్షుడు చేయగలిగిందే ఏమి టుంది? ఎంతచేసినా సాధ్యంకాలేని పనుల కోరగానే అయన ధైర్యంగా చేపట్టారు అందుకు అయనను అభినందిం చాలి

కరవుభత్యంపై ప్రభుత్వ నిర్ణయంపట్ల కడప ఉపాధ్యాయుల నిరసన

హైదరాబాద్ జనవరి 10 కరువుభత్యం హెచ్చింపుకు గూర్చి ఉపాధ్యాయసంఘాలతో చర్చించకుండా ఉపాధ్యాయ సంఘాలు కోరిన మేరకు డి ఏ హెచ్చించకుండా ప్రభుత్వము చేసిన ఏకపక్ష నిర్ణయానికి నిరసనగా కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు శ్రీ పవిరెడ్డి తెలియజేశారు.

కేంద్రప్రభుత్వము తన ప్రమోషను 80 పాయింట్ల మేరకు పెరిగినదని నిర్ణయించి ఆమేరకు కేంద్రప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెంచినది కాని మన రాష్ట్రప్రభుత్వము 20పాయింట్ల మేరకు మాత్రమే కరువుభత్యం హెచ్చించి అందులో సగము మాత్రమే సగదు రూపేణా ఇస్తానని చెప్పడము ఉపాధ్యాయులకు తీవ్రనిరాశ గలిగించుచున్నది. ఎప్పుడో సంవత్సరం మధ్యలో ఈ విషయమై మరొకసారి పరిశీలించగలమని చెప్పిన రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారి మాటలుఉపాధ్యాయుని తృప్తిపరచలేవు ఉపాధ్యాయులు ప్రత్యక్ష చర్యలకు సిద్ధపడుచున్న సమయము ప్రభుత్వ ప్రకటన ఉపాధ్యాయుల నిర్ణయమునుమార్చలేదు అందువల్ల ప్రభుత్వము తననిర్ణయమునుపునః పరిశీలనచేసి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు కోరినవిధంగా జనవరి 15వారాము లోగా కరువుభత్యమును హెచ్చించవలసినదిగా కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షుడు శ్రీ కారవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

వేల్పూరు స్టేషన్ వద్ద మూడు రైళ్లనిలిపివేత

హిందీవ్యతిరేకోద్యమ వాదులచర్య

హైదరాబాద్ జనవరి 10 యు ఎన్ ఐ పశ్చిమ గోదావరి జిల్లా వేల్పూరు గ్రామంలోని హైస్కూలు విద్యార్థులు మొన్న స్థానిక రైల్వేస్టేషన్ వద్దకూడు మొయిన్లను నిలిపివేసి వాటి బోగీలకు హిందీ వ్యతిరేక నినాదాలు గల పోస్టర్లను అంటించినట్టు ఇక్కడికి అధికార వార్త అందింది.

విద్యార్థులు మొయిన్లను ఆపడానికి ముందు కొన్ని బోగీలకు పట్టాలను రైలుకట్టకు అడ్డంగా పెటారు. వేల్పూరు హైస్కూల్ స్టేషన్‌కు చెందిన రైల్వే పనివారు విద్యార్థులను కలుసుకొని రైలుకట్టకు అడ్డంగా పెట్టిన రైలుపట్టాలను తొలగించవలసిందని వారిని కోరగా వారు వాటిని తీసివేశారు. విద్యార్థులతర్వాత కొంత సేపు ఎవ్వని రైలు కట్టకు అడ్డంగాఉంచినానికివ్వ పెట్టిన కారణాన మూడు మొయిన్లు ఆపవని వరిగా అవవలసివచ్చినట్టు వార్త తెలిపింది.

ప్రధాని ఇందిరకు యావద్దేశం మద్దతు

మహిళా కాంగ్రెస్ సమావేశంలో నిజలింగప్ప అభిభాషణ

హైదరాబాద్, జనవరి 10 (యుఎన్ ఐ) ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి యావద్దేశం మద్దతు కలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్ నిజలింగప్ప నిన్న పేర్కొనడంలేదు.

71వ అఖిలభారత మహిళా కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ నిజలింగప్ప దేశ పరిపాలనకు ఒక మహిళ సాంతం సహకరించడం ఎంతైనా తగిఉన్నదని అన్నారు.

యావద్దేశం ఆమెకు అండగాఉన్నది ఆమెకు మా మద్దతు ఉన్నది ఆమె అత్యంత సమర్థవంతురాలైన ప్రధాని అనే పేరు తెచ్చుకొనేటట్టు మేము చూస్తాము అని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

మహిళలు వస్తు సంపిణీ బాధ్యతను చేపట్టి ఉత్పత్తి చారుకు, వినియోగదారుకు సమన్వయ సేతువు నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించాలని శ్రీ నిజలింగప్ప దెలిగేటము కోరారు

సంపిణీ విధానంలో లోపాలు ఏర్పడి బ్లాక్ మార్కెట్లకు ఆస్కారం కలిగినదనీ వహకార సంఘాల కార్యకలాపాలను మెరుగుపరచడ ద్వారా ఆ లోపాలను అధిగమించవచ్చునని ఆయన మాటాడారు.

ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రమైనప్పటికి ఆహారోత్పత్తిని హెచ్చించడానికి అవకాశాలు అపారంగా ఉన్నాయనీ, అధికోత్పత్తికి నిర్వరామ కృషి జరపాలని శ్రీ నిజలింగప్ప కోరారు.

ఆహారోత్పత్తి వినియోగ సమవుల ఉత్పత్తిని హెచ్చించాలనీ సంపిణీ విధానాన్ని నిర్దుష్టవంతంగా సవరించాలనీ ధరలను తగ్గించాలనికోరుతూ తీర్మానం ఆమోదించినందుకు మహిళాకాంగ్రెస్ ను శ్రీ నిజలింగప్ప అభినందించారు. దేశ సమైక్యతను దృఢతరం చేయడానికి మహిళాసంస్థలు పాటుపడాలనికోరుతూ మరో తీర్మానం ఆమోదించినందుకు కూడా ఆయన ప్రశంసించారు.

మహిళలకు ప్రధాని ఉద్బోధ

తమ భర్తలు, పిల్లలు, హితాయత పద్ధతులను విడబాడి, ప్రజాస్వామిక పద్ధతులను అవలంబించేటట్టు మహిళలు ప్రభావపరిచాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రాంతీయ కాంగ్రెస్ కార్యదర్శులతో ఉద్బోధించారు.

దౌర్జన్యచర్యలు, అస్థిర పరిస్థితులు విధ్వంసక చర్యల వల్ల ప్రజలు మామూలు కార్యకలాపాలు చూసుకొనడానికిగల హక్కు కుంటుపడుతుందనీ, అట్టి విధ్వంసక చర్యలకు పాల్పడేవారు ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ప్రధాని చెప్పారు

కొన్నిచోటులలో మహిళలు తమ హక్కులకోసం పురుషులతో పోరాడవలసి వచ్చినదని, కాని మనదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం తదనంతరం స్త్రీలు, పురుషులు కలసి మహిళల హక్కులకోసం ఉద్యమాలను నిర్వహించడం ఆనందదాయకమైన విషయమని ఆమె అన్నారు.

మహిళలలో ఐకమత్యాన్ని పెంపొందించుకొని ప్రజల జీవనాధార నిర్మాణక్షేత్రాలలో అభివృద్ధి కార్యక్రమాలపురోగతికి తోడ్పడాలని మహిళలకు శ్రీమతి గాంధీ విజ్ఞప్తి చేశారు.

మామూలు మార్కెట్‌కు చక్కెర విడుదలద్వారా "ప్రజాధనం దోపిడి"

మధులిమాయే ఆరోపణ

మోరీర్, జనవరి 10 (పి.టి.ఐ) ఇటీవల చక్కెరధర పెరగడంతానిని మామూలు మార్కెట్ లో విడుదలకు కేంద్రప్రభుత్వం పర్మిట్ చేయడం ప్రజాధనాన్ని భారీ మొత్తంలో దోపిడీ చేసినదని ఎస్.ఎస్.పి పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయే మొన్న ఇక్కడ ఆరోపించారు.

శ్రీ లిమయే విలేఖరులతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంలోని ఒకే ఒక వ్యక్తి 50 లక్షలు సంపాదించారని, మిలుల ఖజానాలు కాళీలనికి 50కోట్లు సంపాదించుకొన్నారని ఆరోపించారు.

ఆగస్టు 18వ తేదీవరకూ ఈ విషయం గురించి లోక్ సభలో ఎవరికీ తెలియదని హఠాత్తుగా ఆగస్టు 18న ఈ నిర్ణయం గైకొన్నారని ఆయన అన్నారు.

మామూలు మార్కెట్ లోఅమ్మడానికి ఉద్దేశించిన చక్కెరకు గరిష్టధర నిర్ణయించాలని శ్రీ లిమాయే సూచించారు.

ఘక్తూన్ల ఉద్యమాన్ని సరిపరచాలని ఎ.ఐ.సి.సి.కి విజ్ఞప్తి

లాల్ బహదూర్ నగర్ జనవరి 10 పిటిఐ పరాన్న ఉద్యమానికి అనుకూలంగా ఎ ఐ సి సి ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని పరాన్న స్వాతంత్ర్య పోరాటాన్ని భారతప్రభుత్వం సహకరించగలా సరిపరచేవిధంగా చేయాలని భారత పక్తూన్ సుప్రీం న్యాయవాది ఎ ఎస్ ముల్లా ఎ ఐ సి సి కి విజ్ఞప్తి చేశారు

ఈవిషయంలో భారత జాతీయ కాంగ్రెస్ ఇంతవరకు ఏమీ చేయలేదని విషయాన్ని ఒప్పుకొనక తప్పదని ఎ ఐ సి సి సభ్యులకు అందచేసిన పత్రంలో ముల్లా చెప్పారు.

పాకిస్తాన్ విడ్చిన బాటనుండి పరాన్నజీవుల పోషణలో తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకొనే నిమిత్తం పాకిస్తాన్ పాలకులకు వ్యతిరేకంగా ఆందోళన పాగిస్తున్నారని పాయువ్య సరిహద్దు ప్రాంతంలో పుష్తు భాష మాట్లాడే ప్రజలకు స్వంత దేశాన్ని స్థాపించుకొనడం, స్వయం నిర్ణయాధికార హక్కును పొందించుకొనడం జారి ఉద్యమం ప్రధాన ఆశయాలని ఆన్నత లో వివరించారు.

ప్రధానికి వినతి పత్రం సమర్పించడానికి స్వర్ణకారుల నిర్ణయం

హైదరాబాద్, జనవరి 10 జనవరి 9వ తేదీన స్వర్ణకళరక్షణ దినం జరుపవలసిందని అఖిలభారతీయ స్వర్ణకారుల సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని రాష్ట్రంలోని స్వర్ణకారులు నిన్న ఊరేగింపులు సభలు జరిపారు ఈ సందర్భంలో ఇక్కడ వైశ్యభవనంలో జరిగిన సభకు అంటనగరాలలో స్వర్ణకారులు సుమారు 3వేల మంది హాజరైనారు సభకు శ్రీ బి శ్రీరాములు అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు శ్రీనివాసాచారి లాలేశ్వరాచారి చంద్రమౌళి, యం. శంకరయ్య జి బాలయ్య రాష్ట్ర స్వర్ణకారుల సమ్మేళనం కార్యదర్శి శ్రీ ఎం, గోవిందాచారి ప్రసంగించారు శ్రీ గోవిందాచారి తమ ప్రసంగంలో బంగారం కంట్రోలు చట్టంలో వచ్చిన బాల్గల సవరణ దృష్ట్యా స్వర్ణకారులకు ఎదురైన ఇబ్బందులు సమస్యలను వివరించారు.

కాంగ్రెస్ సభలు సందర్భంగా జరగనానికి వచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి స్వర్ణకారుల తరపున ఒక మెమోరాండం సమర్పించడానికి ఆమెవద్దకు ఐదుగురు సభ్యులుగల ఒక కాంగ్రెస్ వర్గాన్ని పంపించడానికి సభ నిశ్చయించింది.

ఢిల్లీలో జరిగేసభకు పోర్చుగల్‌కు ఆహ్వానంపై వివరణ

బహ్యరాజ్య సమితి జనవరి10(పి టి.ఐ.) న్యూఢిల్లీలో ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి ప్రారంభం కానున్న బహ్యరాజ్య సమితి వాణిజ్య వ్యవహారాల మండలి ద్వితీయ సమావేశాలకు దక్షిణాఫ్రికా పోర్చుగల్ దేశాలకు ఆహ్వానాలు పంపడంపై వివరించడానికి ఇండియా కోరికపై సమితిలోని ఆసియా-ఆఫ్రికా వర్గం మొన్న ఇక్కడ సమావేశమైనది

మహాసభలకు అతిథ్యమిస్తున్న దేశంగా ఇండియా పరిస్థితిని శ్రీ పార్థసారథి వివరించారు.

ఆసియా ఆఫ్రికా దేశాలప్రతినిధులెవ్వరూ ఇండియా పై ఖరినిన్యతి రేకించలేదు. అన్ని విషయాలలోను ఆఫ్రికా దేశాలకు మద్దతుగా నిలుస్తున్న ఇండియాకు ఇబ్బంది కలిగించేరీతిలో ఆఫ్రికాదేశాలవి వ్యవహరించవని ఒక ఆఫ్రికా దేశరాయబారి అన్నారు

వాణిజ్య, అభివృద్ధి వ్యవహారాల మహాసభ ప్రాధాన్యతనుగూర్చి వివరిస్తూ శ్రీ పార్థసారథి వర్ధమాన దేశాలు తమ శక్తి సామర్థ్యాలన్నిటినీ వినియోగించి సంపన్న దేశాలతో ఒప్పందానికి రావడానికి యత్నించాలని అన్నారు.

సమితి దేశాలన్నిటికీ వాణిజ్య అభివృద్ధి వ్యవహారాలమండలిలో సభ్యత్వం ఉంటుంది ఏ దేశాన్నీ సభ్యుడిగా చేయడానికి మండలి సభలో అవకాశంలేదు అందువల్ల అతిథ్యమిస్తున్న దేశంగా ఇండియా సభ్యదేశాలన్నిటికీ- దక్షిణాఫ్రికా పోర్చుగల్ తోసహా ఆహ్వానాలుపంపవలసి ఉంటుందని ప్రయాణానుమతి పత్రాలు (వీసాలు) జారీచేయవలసి ఉంటుందనికూడా శ్రీపార్థసారథి వివరించారు.

17 న కార్పొరేషన్ సమావేశం

హైదరాబాదు జనవరి10 (ఎ ఎస్.ఎస్) నగర మున్సిపల్ కార్పొరేషన్ లోని యస్ యస్. పి. పక్షనేత శ్రీ యస్ పి బసూర్తి మృతి పట్ల సంతాపం ప్రకటించడానికి ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 3 గంటలకు కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

బహిరంగ స్థలాలలో గాలిపటాల ఎగరవేతపై నిషేధం

హైదరాబాద్ జనవరి 10 హైదరాబాద్ నగర పోలీసు చట్టం 66 (1)వ సెక్షను కింద రోడ్లు, బహిరంగ స్థలాలలో గాలిపటాలు ఎగరవేయడం నిషేధించబడినదనీ నేరస్థులను ప్రాసిక్యూట్ చేయవచ్చునని ప్రజల సమాచారార్థం ప్రకటించబడుతున్నది

తెగిపడే గాలిపటాలను నేలకొంచుకోవాలన్న కుతూహలంతో విధులలో గాలిపటాలవెంట పరుగెత్తకుండా తమ పిల్లలను వారించడంద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పౌరులందరూ పోలీసులతో సహకరించవలసిందిగా నగర పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు

జనగామ గుమాస్తా సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

జనగామ, జనవరి 10 గుమాస్తా సంఘం వార్షికసర్వ సభా సమావేశము శ్రీ కాపర్తి నారాయణ అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగినది 1968 సంవత్సరమునకు కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

శ్రీ సముద్రాల వెంకట్రామయ్య అధ్యక్షులు శ్రీ దాని యాదగిరి ఉపాధ్యక్షులు శ్రీ కొమ్మా రాములు కార్యదర్శి శ్రీ బాగరిండి పుల్లయ్య సహాయ కార్యదర్శి శ్రీ రాయిరెడి రెడ్డయ్య సహాయ కార్యదర్శి శ్రీ కాట మైన రామస్వామి కోశాధికారి.

ఖైదీమార్పిడికి బొలీవియా ప్రెసిడెంట్ సంసిద్ధత

మేజర్ మాలోన్‌ను అప్పగిస్తే రెజిస్ డెబ్రేవిడుదల

న్యూయార్క్ జనవరి 10 (ఎ.ఎఫ్.పి) న్యూయార్క్ లో ఖైదీగాఉన్న మేజర్ మాలోన్ ను విడుదలచేస్తే, బొలీవియాలో గెరిలాలకు కాయకత్వం వహిస్తూ ఇటీవల పట్టుబడిన ఫ్రెంచి మేధావి రెజిస్ డెబ్రేను విడుదల చేస్తామని బొలీవియా అధ్యక్షుడు రెనేబారియంటోస్ చిన్న ప్రకటించారు.

గెరిల్లా పోరాటంలో పాల్గొన్నాడన్న ఆరోపణపై రెజిస్ డెబ్రేకు 30 ఏళ్ళ కఠినశిక్ష విధించారు

ఎర్నెస్టో గెవేరా మృతిని గురించి తెలుపుతూ పైనికులతో పోరాడుతున్నప్పుడు ఆయన తీవ్రంగాగాయపడినారనీ, వైద్య చికిత్సకై పొరుగు గ్రామానికి తీసుకొని వెళ్లిన తరువాతనే ఆయన మరణించారనీ ఎంత ప్రయత్నించినా పైనికులకు లొంగిపోలేదనీ, ఆయనను సజీవంగా పట్టుకొనడానికే వియత్నిలాగా మని తెలిసి పక్షంలో పోరాట లోనే ఆయన మరణించియుండె వారని ప్రెసిడెంట్ బారియంటోస్ చెప్పారు.

భారత రచయితలకు సోవియట్ భూమినెహ్రూ బహుమతులు ప్రదానం

బొంబాయి జనవరి 10 (పి.టి.ఐ) సోవియట్ భూమి సమరణ కర్తలు నెహ్రూ స్మృత్యర్థం నెలకొల్పిన బహుమతులను ఇక్కడి మరాఠీ గుజరాతీ సింధీ పంజాబీ భాషలకు చెందిన ఎనిమిది మంది పాత్రికేయులకు మహారచయితలకు మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి రియన్ ప్రదానం చేశారు.

డాక్టర్ పి రియన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రపంచ శాంతికి కృషిచేయాలన్న ఉదాత్త లక్ష్యంతో నెహ్రూ పంచి మహాపాయకుని పేరిట సోవియట్ భూమి ప్రచురణ కర్తలు ఈ అవార్డులు నెలకొల్పడం ఈ లక్ష్యాల కొరకు కృషిచేస్తున్న భారతీయ రచయితలకు ప్రతి సంవత్సరం బహుమతులివ్వడం ముదావహమని అన్నారు ఈ బహుమతులు. భారతీయులైన సోవియట్ ప్రజలు. భారత ప్రజల మధ్య స్నేహం వారధివంటిదని ఆయన అన్నారు.

మతకల్లోలాలపై దర్యాప్తు సంఘం నియామకానికై విజ్ఞప్తి

మజ్లిస్ తమిరెసంస్థ తీర్మానం

హైదరాబాద్ జనవరి10 (ఎ ఎస్ ఎస్) ఇటీవల జరిగిన మతకల్లోలాలపై విచారణ జరపడానికి ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించవలసిందని కేంద్రప్రభుత్వాన్ని కోరడానికి అఖిలభారత మజ్లిస్ తమిరెమిలత్ సంస్థ కార్యవర్గం గత బుధవారం జరిగిన సమావేశంలో నిర్ణయం గైకొన్నది షోలాపూర్ అహ్మదాబాద్ మలెగోవన్ ప్రాంతాలలో జరిగిన కల్లోలాలకు సంబంధించిన కేసులు మజ్లిస్ తమిరెమిల్లత్ సంస్థ జాతీయ కార్యవర్గ సభ్యుడు రహీంఖాన్ ఇటీవల మహారాష్ట్రలో మతకల్లోలాలు జరిగిన ప్రాంతాలలో పర్యటించారనీ ఈ సంస్థకు చెందిన ఒక ప్రతినిధి వర్గం సభ్యులుకూడ పైప్రాంతాలను తరచూ సందర్శిస్తారు.

వాషింగ్టన్ ప్రకటన అమలు జరపడానికే ఇండియాకృతనిశ్చయం

రాష్ట్రపతి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ జనవరి 10 (పి టి ఐ) తాష్కెంట్ ఒప్పందం స్వాధీనపరచుకున్న ప్రాంతాలను పాకిస్తాన్ తో మామూలు పరిస్థితులు తిరిగి ఏర్పడుటకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనీ ఇండియా నిర్ణయాన్ని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ పునరుద్ఘాటించారు

తాష్కెంట్ ప్రకటన ద్వితీయవార్షికోత్సవం సందర్భంగా పంపించిన పుస్తకం "భారత పాకిస్తాన్ దేశాలమధ్య స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడ డానికి తాష్కెంట్ ప్రకటనలో పేర్కొన్న విధంగా పరస్పర సహకారం ఉభయ దేశాలు కలసి చర్చించుకోవడమే ఉత్తమ మార్గమని మనం హృదయపూర్వకంగా విశ్వసిస్తున్నాం అని అయన చెప్పారు.

దురదృష్టవశాత్తూ, పాకిస్తాన్ గత రెండు సంవత్సరాలలోనూ ఈ లక్ష్యం పట్ల మందగతితో అమలు జరుగుతున్నదని అయితా ఉభయదేశాల మధ్య సంబంధాలు మెరుగు పరచుకోవడానికై ముందు పరతులు అవేవీ లేకుండానే భారతదేశం సిద్ధంగా ఉన్నదని రాష్ట్రపతి అన్నారు.

ఓనమాలు

సంక్రాంతి పండుగ నిర్ణయము

అయ్యా,

ఈ సంవత్సరము జనవరి 14వ తేదీ పుష్యశుక్ల దశమర్థశీలు ఆదివారము సాయంత్రము గం. 6-1 నిముషాలకు సూర్యుడు విరయన మకరరాశిని ప్రవేశించుచున్నాడు. ఈ సందర్భమును పురస్కరించుకొని జరుపబడు స్నానాదులను చెప్పుడు దేయవలెనను జిజ్ఞాసతో జనులకు తెలుగవచ్చును

"యద్య స్తమయ వేళాయాం మకరం యాతిభాస్కరః। పదోపే బార్యరాత్రేతా స్నానం దానం వరేహని

"రాత్రేపూర్వభాగే మకర సంక్రమే వరేహ్నో ఉదయే వ దశాద్యః పుణ్యాః ఇతి-వింద నిత్యేపామ విరోధః"

"మకరేపామాత్యేన పరదినే పుణ్యతే వి పుణ్యాతిశయార్థం పంచదశ్యః ఇతి-ఇదం వచనం"

అని శాస్త్రములలో నిర్ణయమై వున్నది.

కాన ప్రజలెట్టి సందేహమును పెట్టుకొనక ది. 16-1-1968 సోమవారము వాటి సూర్యోదయము మొదలుకొని గం 8-50 వి లకు లోపుగా స్నానదానాదులను చేయుగము జరుపుకొని భగవత్కృపకు పాత్రులు కావలసినదిగా ఆస్తిక ప్రజాశ్రేణికి విజ్ఞప్తిచేయుచున్నాడను.

పండిత
బి యం సూర్యనారాయణశర్మ
విశాఖపట్నం

* * *

ఆర్మూర్ పశువైద్యశాలలో మందుల కొరత

అయ్యా

ఆర్మూరు పశువైద్యశాలలో మందులు లేవు డాక్టర్ దగ్గరకు పోయి అడిగినచో లేవు రమ్మని చెప్పెదరు. డాక్టరు పరిధైన 'బైముకు అనుమతికి కావడము లేదు. దినివలన పశువులు చనిపోవడము జరుగుచున్నవి కావున పై అధికారులు తగు దర్యాప్తు జరుపుకొనగలరని విజ్ఞప్తి చేయుచున్నాను

ఆర్ రామ్‌మోహన్
విశాఖపట్నం.

* * *

చేనేత వస్త్రాలపై ప్రత్యేకతలేని రిబేటు

అయ్యా,

ఆంధ్రప్రదేశ్ లోని అధిక ప్రజలు జరుపుకొను పండుగల్లో ముఖ్యమైనదిగా భావించబడుచున్న "సంక్రాంతి" పండుగ సందర్భమున చేనేత సహకార సంఘముల ద్వారా విక్రయించు కాబడు చేనేతవస్త్రాలపై అయిదు (5%) శాతం చొప్పున ప్రత్యేకరిబేటు తేదీ 7వ తేదీనుండి 18వ తేదీవరకు ఇవ్వుటకు రాష్ట్ర సర్కారు ఎంతో ప్రయత్నముపై అనుమతి చినది.

కాని ఈ ప్రత్యేకరిబేటువలన ప్రజలకానికి ప్రత్యేక ప్రయోజనం గోచరించడము లేదు. ఎందుకనగా గత సంవత్సరం సంక్రాంతి పండుగకు ప్రత్యేకంగా పదిహేను దినములవరకు పది శాతము చొప్పున ప్రత్యేకరిబేటుకు అనుమతించగా ఇప్పుడు ఐదుశాతము చొప్పున పది దినముల కొరకే అనుమతించినది ప్రత్యేకరిబేటు అనగానే పదిశాతము లభిస్తుందని ప్రజలందరికీ తెలిసిపోయి పది శాతము ప్రభుత్వము లోగడ ప్రత్యేకరిబేటు ప్రకటన పెట్టినప్పుడల్లా ప్రజలను ఎంతో ఆకర్షించినది వస్త్ర విక్రయానికి తగినవోళా హాముకూడా అలించినది కాని ఈ ఆకస్మికమార్పువల్ల ఇటు ప్రజలకు అటు సహకార సంస్థలకు నిరుత్సాహ మేర్పడినది. ఎందుకనగా ఏ శాఖం రిబేటు పలవ వస్త్ర విక్రయం ఎక్కువ అవుతుందన్న ఆశ సంఘాలకు లేదు. వస్త్రాలు ఖరీదు చేస్తే అతగా లాభపడుతామన్న ఆశ ప్రజలకు లేదు.

గత పదుబాలుగు సంవత్సరములకుండి అమలు యందున్న రిబేటును రాష్ట్ర ప్రభుత్వము ఆకస్మాత్తుగా గతజూన్ 67) నుండి నిలిపివేసినది అప్పటినుండి వస్త్ర విక్రయానికి ఎంతయో అంతరాయము ఏర్పడినది సర్వసహజంగా ప్రాథమిక సంఘాలలో అమ్మకాలు నిలువలో గుడ్డ నిలువై పోయి పారిశ్రామికులకు పని కల్పించలేని స్థితి ఏర్పడినది.

ఈ స్థితిలో ప్రత్యేక రిబేటు గత సంవత్సరంకన్న ఎక్కువ రేటుతో ఎక్కువ కాలము కొరకు అనుమతించగలదని ఆశించబడినది. కాని యాభై శాతము రిబేటుతగ్గించి తక్కువ కాలము కొరకు అనుమతి చేయడం జరిగినది. ప్రభుత్వము ప్రాథమిక సంఘాల పరిస్థితిని గమనించి యీ విషయాన్ని పునఃపరిశీలించాలని కోరుచున్నాను.

వనమాల లక్ష్మణ్
మేనేజర్
చేనేత సహకార సంఘం
అగిర్యాల.

పరిటుంబ నియంత్రణ ప్రచారంకోసం 10 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, జనవరి 10 (యు. ఎన్. ఐ) కుటుంబనియం

స్వాగతోపన్యాసం

(1వ పేజీ తరువాయి)

మాన్యులు శ్రీ నిజలింగప్పగారికి భారత ప్రభుత్వకర్తృధారిణి శ్రీమతి ఇందిరా గాంధీ గారికి. మహోన్నత స్వాగతం.

ఆంధ్రకేసరి చెందిన వాయకమన్యులకు. ప్రదేశ్ కాంగ్రెస్ అధిపతులకు. సర్వాస్థలి వాసులైన ప్రముఖులకూ. మహానుభావులకూ సుస్వాగతం

కాంగ్రెసు మహాసభలు ఆంధ్రప్రదేశ్‌లో. భాగ్యనగరంలో చరిత్రప్రసిద్ధమైనవేమైనానంలో నిర్వహించడంలో ఎంతో ఔచిత్యం ఉంది హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనంఅయిన అనంతరం జాతిపిత నెహ్రూయిక్కడికే విజయయాత్ర పూర్తిచేశారు. వల్లభాయిపటేల్. అజాతశత్రు రాజేంద్ర ప్రసాద్. యిదే మైదానంలో బహ్మాండమైన బహిరంగ సభలో జాతి నుద్దేశించి ప్రసంగించారు. నవనీత సమానమైన నిండు మనసుతో. ఆంధ్రజాతినాదరించి ఆంధ్ర ప్రజా హృదయంలో శాశ్వతస్థానం అలంకరించిన లాల్ బహదూర్ దివ్యస్మృతిని చిరస్మరణీయం చేసిన స్టేడియం నిలిచి ఉన్న స్థానం యిది

భాగ్యనగరపు నివాసులు

దేశ సంస్కృతిని జీర్ణించుకొని, విభిన్న సంస్కృతుల మేలి కలియికగా రూపొందిన జంటనగరాలు సమస్త భారతదేశానికి మాతృరూపం వంటివి. ఈ విశాల భారతదేశంలో ప్రతి ప్రాంతీయునకూ ఉనికి పట్టు హైదరాబాద్. సకల ప్రాంతీయులు సమైక్యతతో. అన్యోన్యతతో మెలగి. మత. భాష. భావ వైమనస్యాలకు అతీతంగా. సాంఘిక జీవనాన్ని సంపన్నం చేస్తున్నారు. వివిధ ప్రాంతీయ జీవన విధానాలకన్నిటికీకూడలిక్షేత్రం అయిన హైదరాబాద్ నగరం. నూతన అలంకారం సంతరించుకొని. జాతీయ జాయకులకు నివాళి అర్పిస్తోంది

శతాబ్దాల స్నేహ సంబంధాలు

ఈ మహాసంస్థ పౌరధ్యాన్ని స్వీకరించిన శ్రీ నిజలింగప్ప ఆంధ్ర ప్రజలకు పొదుగింటివారు. భౌగోళికంగానే గాక. ఆంధ్రులకూ, కర్ణాటులకూ శతాబ్దాల నుండినన్నిహిత. సాంస్కృతికసంబంధాలు ఉన్నాయి. అష్టదిగ్గజాలవేమహాకవులు అందరలమై కించి. ఆంధ్ర సాహిత్య చరిత్రలో స్వర్ణయుగం సృష్టించిన కర్ణాట చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయల కాలంలో భాగ్యవీకుగా భాసించింది రాయల సీమ.

"ఎవ్వ రేమన్న నంద్రు వా రేమి కొరత?
వా కవిత్వము నిజము కర్ణాటభాష"

అని ప్రౌఢిగా పలికిన శ్రీ బాదుడు కవిసార్వభౌముడు. శతాబ్దాల స్నేహ సంబంధాలు నెనరేమకున్న పొరుగింటి పెద్ద అధ్యక్షతన మహాసభలు ప్రారంభం కావడం ఆ ప్రదేశానికి గర్వకారణం.

సభాప్రాంగణం

స్వర్గీయ ప్రధాని దివ్య స్మృతికి రీతికాశిగా. ఆంధ్రజాతి సమర్పించిన సభా ప్రాంగణం "లాల్ బహదూర్ "నగర్ నా విశాలమైన. కెమరుసీమ గత చరిత్రను స్మరణకుతెచ్చే అపూర్వ ఆంధ్ర శిల్ప కళావైభవంతో తీర్చిదిద్దిన ముఖద్వారాలు; బాట విజ్ఞానపు విద్యుల్లతలు. మధుర స్మృతులతో మీ మనస్సుమధ్యలో భాసించగలవని భావిస్తున్నాము.

మహాపురుషుల సంస్మరణ

తుపాకిగుండుకు నిండు గుండెను ఎదురిచ్చి, పరపాలకులకు సింహస్వప్నంగా, మేరుసగధీరుడుగా. పాటలేని మేటివాయకుడుగా. మూర్తీభవించిన ఆంధ్రత్యాగికి చిహ్నంగా. భారతరాజకీయఆకాశంలో విరాజిల్లే ధ్రువతార ఆంధ్రకేసరి దివ్యస్మృతికి అంకితంఅయినముఖద్వారం ఆది

ఎనలేని వితరణ. నిరుపమాన దానశీలత మూర్తీభవించిన మహామనీషి కళాప్రపూర్ణ కాళీపట్నం రామేశ్వరరావు పంతులు. అతిశయోక్తుల పొంతలోవినిత్యతవస్త్ర. మహామనిహృదయకుహరం నుండి "విశ్వజాత" అని పిలిపించుకున్న దానశీలుడు దేశోద్ధారకుని దివ్యస్మృతికి అంకితం అయిన ద్వారం కాకతీయుల శిల్పసంపదను సంతరించుకుంది

శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆంధ్రరత్న మేకాదు. నిజంభారత రత్నదీపం. గుంటూరీసీమ సకల రాజకీయ, ఆంధ్రుల ఉద్యోగ భారతీయ సంస్కృతిలో అంతర్వాహినిగా తొణికిసలాడే నిస్వార్థత్యం, ధీరత్వం అపారపాండిత్య-ముగ్ధమోహన సంగీతస్రవంతి మూర్తీభవించిన ప్రజోద్ధారుణుడు "ఆంధ్రరత్న దివ్యస్మృతికి అమరావతి శిల్పి పాత్రవం ప్రతిబింబించే ద్వారం అంకితం అయింది.

ఒక ఉన్నత ఆదర్శంలో ఖానించి, ఉత్తమలక్ష్యాన్ని సాధించి దేశానికి దేహం ధారపోసి ఆదర్శం కోసం ఆత్మాహుతి అయిన "అమర జీవి" పొట్టి శ్రీరాములు దివ్యస్మృతికి అంకితం అయిన ద్వారం విజయనగర సామ్రాజ్య శాలపు శిల్ప విజ్ఞానంతో, విరాజిలుతోంది

శతాబ్దాల తరువాత తెనుగునేమ సమగతకు, సంస్కృతి కల్పనకు పూనుకొని నిశితాంధ్ర ప్రాంతమూ తెలంగాణమే నని పాటలిప్పిన ధీమంతుడు బూర్గుల పేరిట అంకితం అయిన ద్వారం గోల్కొండ మరణాలు పల్లవింపచేసిన శిల్పప్రక్రియను ప్రతిబింబిస్తోంది.

దక్షిణ భారతభూమిలో, చరిత్రప్రసిద్ధమైన నగరులో. సమాజేశమైన కాన్పు పల్లవద్దమైన చర్చలు కావించి, జాతిని వేదిస్తున్న వివిధ సమస్యల పరిష్కారానికి. సాంఘిక, ఆర్థిక పురోగమనానికి పూనుకొనగలరని చరిత్రాత్మకమైన నిర్ణయాలు కావించి. మహాసభలు సార్థకం చేయగలరని ఆశిస్తున్నాము.

ఎన్నికల పరిణామం

అనేకుహేమాచల పర్యంతరాజ్యాధికారాన్ని రెండు దశాబ్దాలపాటు అనిచ్ఛన్నంగా నిర్వహించినకాంగ్రెసే స్థానంలో అనేక రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి ఈ పరిణామం కాంగ్రెస్ భవితవ్యానికి భద్రత చేకూర్చకపోయింది. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయగలదని ఆదిలో ఆశించారు కొందరు. ఓటు మండి దృష్టి. తుపాకి తూటామీదకు మళ్ళకుండా. నిశారించగలదని అనుకున్నారు. శాసనసభావేదికపై నిర్ణయం కావలసిన సమస్యలు, నడిబజారునపడ పని భావించారు. ఇటువైన అయిదా శాసనసభా కార్యక్రమాదులు హుందాగా, మరింత ఉన్నతపాంప్రదాయాల ఒరవడిని పొగగలవని ఆశించారు. ఈ ఆశలు అనతికాలంలోనే అంతరిస్తున్నాయి! ప్రజాస్వామిక వ్యవస్థలకు సుస్థిరత చేకూర్చే బాధ్యత ప్రధానంగా కాంగ్రెస్ పక్షస్థానపై పే పడింది. నేడు కాంగ్రెస్ నిర్వహించవలసిన చరిత్రాత్మకమైన పాత్రయిది.

సంకీర్ణ ప్రభుత్వాలు

కాంగ్రెస్ పార్టీలో పెలిగిన అంతర్విభేదాలు మూలంగా, యితర పార్టీలకు సంక్రమించిన రాజ్యాధికారం తమఅంతరంగిక పటిష్టతద్వారా సుస్థిరం చేసుకోలేక విపలంఅయ్యాయి ప్రత్యామ్నాయ పార్టీలు. ప్రజలకుచేకూర్చిన ప్రయోజనాలు ప్రాతిపదికగా కాంగ్రెసేతర ప్రభుత్వాలు తమమనుగడను సమర్థించుకోలేక పోయాయి కాంగ్రెస్ వ్యతిరేకతముందు ఆవిర్భవించిన అధికారం సాగించిన ప్రయోజనాలద్వారా శాశ్వత కేంద్ర ప్రభుత్వంతో పాగించిన సంఘర్షణద్వారా నిలుపుకోవాలనే దోరణి పాటిలో ద్యోతకం అవుతోంది. కేంద్ర రాష్ట్రాలసమన్వయ సమస్యనుస్పృశించి రాజ్యాంగాన్ని పరిశీలించే పరిస్థితులు కల్పిస్తున్నారు. సృజనాత్మకమైన కార్యాచరణ కన్నా. వ్యతిరేక విధానాల మీద విశ్వాసం పెరిగిన పార్టీలు విశృంఖలంగా విహరిస్తున్నాయి. కొద్దిపాటి వ్యక్తుల దుడుకుతనానికి మొత్తం సమాజం అంతా తల ఒగ్గవలసిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితులను ప్రజాతంగా పరిశీలించాలి మనం కృత నిశ్చయంతో. దృఢవైఖరితో యీపరిస్థితుల నెదుర్కొనాలి ఈ దిశలో సముచిత నిర్ణయాలు తీసుకోవడం యీ మహాసభ ప్రముఖ కర్తవ్యం.

మిశ్రమకాలేని మిశ్రమ పార్టీలు

కాంగ్రెసేతర ప్రభుత్వాల నిర్మాణంతో కాంగ్రెస్ హయాం అంతం అవుతుందని ప్రకటించిన పార్టీల మిశ్రమ ప్రభుత్వాలు క్రమ క్రమంగా పతనం అవుతున్నాయి. సంకీర్ణ పార్టీల సమ్మేళనం కాంగ్రెస్ పక్షానికి ప్రత్యామ్నాయం కాజాలదు. అంతర్గత అంతర్ముఖ సంఘర్షణకి ఆలవాలం అయిన సంకీర్ణ ప్రభుత్వాలు. రాజకీయ సుస్థిరత ఆర్థిక పురోగమనం సాధించలేవు మిశ్రమం కాలేని మిశ్రమ పార్టీల సిద్ధాంతాలకు స్వస్తిచెప్పి పదవులపంపకానికి పాకులాడి, సంకీర్ణ ప్రభుత్వాలు స్థాపి దడం. ప్రజాస్వామ్య మనుగడ కే గొడ్డలిపెట్టు ప్రజాస్వామ్యం పటిష్టంగా వెలకొన్నఇంగాడువంటి దేశాలలో పలె నిర్దిష్ట సిద్ధాంతాలు. కార్యక్రమాలు ప్రాతిపదికగానిర్మితత్యపాధినక పూనుకున్న రెండు-లేక-మూడు పార్టీల విధానం ప్రజాస్వామ్యానికి పుష్టినిస్తుంది. దేశరాజకీయాలలో ఈ నూతన పరిణామం ప్రాదేశికంకావాలి. తుదిశలో కాంగ్రెస్ కర్తవ్యాన్ని నిర్వహించాలి.

రాజకీయ సుస్థిరతకు. ప్రజాస్వామ్య భద్రతకు కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేయడమే ఏకైక మార్గం అంతర్గత బలహీనతలనుతొలగించి పార్టీని పటిష్టం చేసే కార్యక్రమాలు చేపట్టాలి. క్రమశిక్షణ పెంచి, సిద్ధాంత దృష్టి అలవరచే విధానాలూ మార్గాలూఅన్వేషించాలి. పాటించాలి

విపరీత వాఖ్యానాలు

ప్రజాస్వామ్యానికి వివిధ వైకల్య వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కూకటివేళ్ళతో పెళ్ళగించాలని ఉవ్విళ్ళూరే పార్టీలు ప్రజాస్వామ్య సంరక్షకులుగా ధర్మపన్నాలు వల్లిస్తున్నారు అధిక సంఖ్యా బలం కోల్పోయిన ప్రభుత్వపక్షం కక్షిమ బెంగాల్‌లో తిష్ఠవేసుకోడం ప్రజాస్వామ్య అవుతుందా? సంఖ్యాబలం లేని అధికారాన్ని సంప్రజాస్వామిక మార్గాలు సమర్థిస్తాయి? ప్రభుత్వం నిర్వహించే యోగ్యత మృగ్యమైనపుడు వారిని ఎవరు పదవి నుండి బర్తరఫు చేయాలి నేడి ఒక సూత్ర రాజ్యాంగ సమస్య ఈ సమస్యపై అభిజ్ఞులు ప్రకటించిన విభిన్న అభిప్రాయాలుకూడ, అధికారపుటుట విడినాడని పార్టీల ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రవృత్తిని గర్హించ పోవడం విస్మయం కలిగిస్తోంది

ప్రజాస్వామ్యానికి పరీక్ష

శాసనసభలో కోల్పోయిన బలాన్ని బయటకుత్రోసిన కిల్లింద్వారా సమకూర్చుకోవడం అరాచకం అలజడిలో లంపట్టింది. ప్రజాస్వామిక వ్యవస్థలను పరిక్షించడం గర్హనీయం తుపాకీ తూటానుండి రాజకీయ అధికారం అనిర్భవిస్తుందనే విశ్వాసానికి ప్రజాస్వామ్యానికిపొంచి లేదు ఎనలేని శ్యాగాలు చేసి పర ప్రభుత్వాన్ని పారద్రోలిన యీ దేశంలో. పొరుగుదేశాల మహనీయ జాతినేతలు కావులేదు సత్యాహింసలు సాధనంగా స్వాతంత్ర్యం సముపార్జించి మాతనచరిత్ర సృష్టించిన యీ పవిత్ర క్షేత్రంలో హింసావాదాన్ని. విధ్వంసక చర్యలను సహించలేమని నిరూపించాలి ఈ పవిత్ర కర్తవ్యాన్ని నిర్వర్తించాలి మనం.

ప్రతిపక్షంలో ఉండగా. సిద్ధాంతాల మీద రాద్ధాంతాలు జరిపిన పార్టీలు, అధికారం పొలిమేరల్లో. పదేళ్ళుంటేందుకు అవకాశవాదాన్ని అలంబన చేసుకున్నాయి అవకాశ వాదాన్ని అందలం ఎక్కించడంతో పార్టీల మార్పిడి అధికార వేశరణకు అవాయాసమైన అడ్డదారిగా దారుపరించింది ఈ విషమ పరిణామం ప్రజాస్వామికపు మూలాలు బలవిశ్వాసానికి దారితీయకముందే నిరోధించాలి. ఉన్నత ఆదర్శాలూ, ఉత్తమ సాంప్రదాయాలూ దేశభవితవ్యాన్ని తీర్చిదిద్దాలి. జాతి హృదయంలో ప్రజాస్వామిక విలువలు పటిష్టంగా ప్రతిష్ఠించాలి. ఈ పవిత్ర ధర్మ నిర్వహణకు కాంగ్రెస్ పురస్కరకేంద్రం కావాలి.

లక్ష్యసిద్ధి-క్రమశిక్షణ

సిద్ధాంతచర్చకు, విధానాల విమర్శనకు మహాసభలు ఒక అపూర్వఅవకాశం ఇంతవరకూ సాగించిన కృషి, సాధించిన ఫలితాలు సమీక్షించుకోవాలి. సంస్థలోని లోపాలను ఆశోధించుకొని, ప్రణాళికా కార్యక్రమానికి ఉపక్రమించాలి. దేశానికి దాపురించిన అరిష్టాలను అరికట్టాలి. ఈ బాధ్యత ప్రభుత్వయంత్రాంగానికే అప్పంచి. అధికార రాజకీయాల సుడిగుండంలో పరిభ్రమించే పాతపాంప్రదాయం పోవాలి. ఆదర్శాలు వల్లించి. గత చరిత్రను సంస్మరించే బూజుపట్టిన విధానాలకు స్వస్తిచెప్పాలి. దీక్షా. దక్షతలతో ప్రజా కార్యక్రమాలు చేపట్టాలి "లక్ష్యశుద్ధి". "క్రమశిక్షణ' మన మాతన విధానాలు. మనం ఆశించిన ఆదర్శాలకు ప్రతిబింబంగా మన పార్టీ రూపొందాలి. మన లక్ష్యసాధనకు అనువైన పరిశీలనగా ప్రతికార్యక్రమా భాసించాలి. కాంగ్రెస్ మహాసంస్థ నవచైతన్యంతో. నిండు ఉత్సాహంతో, దీక్షాదక్షతలతో. జాతీయ కార్యక్రమ నిర్వహణకు ముందంజ వేయగలదని, యీ మహాసభ కాంక్షించే చరిత్రాత్మకమైన నిర్ణయాలు ఇందుకు దోహదం చేయగలవని ఆశిస్తున్నాను.

అవ్యవధిలో మహాసభలు దిగ్విజయంగా నిర్వహించే బృహత్తర కార్యభారాన్ని ఆంధ్రజాతిస్వీకరించింది. అతిథి సత్కారానికి ఆంధ్రజాతిది పెట్టిందిపేరు అతిథి మర్యాదలలో ఆంధ్రులు ఉరుకాడడమేగాని వెనుకాడడమెరుగరు. ఆ కారణంగానే పక్షంరోజుల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్‌లో యీ మహాసభలు ఉన్నతస్థాయిలోనిర్వహించేందుకు నడుం కట్టారు ప్రహ్లాదరెడ్డిగారు, నిండైన తెనుగుబిడ్డకాబట్టి.

"సహ పశీర పా పురుష, సహ ప్రాణ, సహ సహపాత్.

సభూమిం విశ్వతో వృత్వా. అత్యతిష్ఠ దశాంగులమ్,

అనువేద యిక్కుతో వర్ధించినట్లు సహ పశీర్షములతో సహ ప్రాణములతో. సహ పవ వేశాలతోస్వల్ప వ్యవధిలో ప్రతినిధులందరికీ యథాశక్తి పదుపాయాలు సమకూర్చేందుకు అహోరాత్రాలు అవ్యాహతఘటనాపటిమచివిన చేసింది ఎన్ని చేసినా లోపాలుతొలగుమరెన్నో ఉండవచ్చు బాహుళ్యంతో విటిని మన్నించండి. చరిత్రాత్మకమైన నిర్ణయాలు చేయగల యీమహాసభలు జయప్రదం కావాలని కాంక్షిస్తూ. అహ్వాన సంఘం తరపున తమకు మరయొకసారిస్వాగత సమర్పిస్తున్నాను.

"సహ వా నవతు. సహనౌ భునక్తు. సహవీర్యం కరవావహై. తేజస్వి నా వధీత మస్తు'

ఖారీఫ్ ప్రాజెక్టుల నిర్మాణం కేంద్రమే చేపట్టాలని నిజలింగప్ప సూచన

రాలు, నిధులు కేంద్రం సంక్రమించి చేయడంద్వారా రాష్ట్రాలపై ఆర్థిక బాధ్యత మనుంచాలని తమవైఫల్యాలను వారు కేంద్రానికి అంటగట్టకుండా నివారించాలి

"దున్నేవాడికే భూమి" హక్కు అనే లక్ష్యాన్ని ఇప్పటినుండి సంవత్సరంలోగా అన్ని రాష్ట్రాలు అమలు జరపాలి

వ్యవసాయాన్ని పరిశ్రమగా పరిగణించి బ్యాంకులు ప్రభుత్వ రాయితులకు పాత్రంలో తిక్కవడ్డీపై రుణాలు అందించవలెనని

ప్రజాశాశ్వత సంఘం కేంద్ర ప్రభుత్వం భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని న్యాయంగా చేపట్టాలి

ప్రసంగం పూర్తిపాఠం

నా ఉపన్యాసం వినిపించే ముందు ఈ మహాసభ ఆహ్వాన సంఘాన్ని అభినందించవలసి ఉన్నది అత్యల్ప వ్యవధిలో వారు అన్ని ఏర్పాటు చేసి మహాసభ జరిగేందుకు వీలు కలిగించారు ఈ మహాసభ మహారాష్ట్ర కాంగ్రెస్ వద్ద జరుగవలసి ఉండినట్లు మీకు తెలుసు కాని గత డిసెంబరు 11 వ తేదీన ఆ ప్రాంతంలో మహోపద్రవకరమైన భూకంపం సంభవించింది. ప్రజాలకు అమ్తులకు విశేష నష్టం కలిగింది అందువల్ల మహాసభ అర్థంతరంగా జరిగేవీలు లేకపోయింది. ముఖులు కుటుంబాలకు మనవాపాపం ఇతరమైన కష్టనష్టాలకు గురి అయినవారికి మన సానుభూతి అందజేస్తున్నాము

సమర్థవంతులైన పాలకులు అధ్యక్షులు ముఖ్యమంత్రి కాయకర్తలు కేంద్ర ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం. సమయోచితంగా వ్యవహరించి చరిత్రాత్మకమైన ఈ హైదరాబాద్ నగరంలో మహాసభ జరిగేందుకు మూడు మూడు వారాలవ్యవధిలో అద్భుతమైనఏర్పాట్లు చేశారు ఇందుకుకారికి హృదయపూర్వకమైన మన ధన్యవాదములు తెలుపుతున్నాము. హైదరాబాద్ నగరం విభిన్న సంస్కృతి కాహామలకు బలవత్తరమైన సంగమస్థానం

గురుతర బాధ్యత

గురుతరమైన బరువు బాధ్యతలతో కూడిన భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నిర్వహించమని మీరు నన్నుకోరారు. తోగడ స్వాతంత్ర్య సమర యోధా గేవరులు. రాజనీతి కోవిదులు. విద్వాంసులు, కాపుకులు, పరిపాలనాదక్షులు మొదలగు మహామహులు ఈ సమున్నత పదవిని అలంకరించి దేశ ప్రజలకు కాయకత్వంవహించారు ఈ విషయాన్ని మనస్సుకు తెచ్చుకున్నప్పుడు, నేడో అల్పజ్ఞతాభావం, వినమ్రత నన్ను ఆవరిస్తున్నవి. ఈ పదవి బరువు బాధ్యతలు స్వీకరించేందుకు నేను విముఖంగా ఉండిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. వ్యక్తిగతంగా నాలోని లోటుపాటు మాత్రమే గాక. ప్రస్తుత పరిస్థితిలో బహుళంగా అంతర్భూతమై ఉన్న జటిల సమస్యలు కూడా అందుకుకారణం. కాని. రెండు మూడు దశాబ్దాలుగా నేను కలిసి పని చేసినమిత్రుల ఒత్తిడివల్ల. ఈ బాధ్యతా స్వీకరణకు నేను సమ్మతించవలసివచ్చింది ఈ మిత్రులు. అంతకన్నా ఎక్కువగా ప్రతినిధులు యావన్మంది నా యెడల చూపిన విశ్వాసంతో ధైర్యం తెచ్చుకొని అధ్యక్షపదవిని చేపట్టాను. మీరు నన్ను సత్కరించగా ఎన్నుకున్నందువల్ల గురుతర మైన బాధ్యతలను నిర్వర్తించడంలో మీరు నాకు సంపూర్ణమైనసహకారం, సద్దతు, సలహాలు ఇస్తుగలరని గట్టిగా నమ్ముతున్నాను.

మనజాతి చరిత్రలోని ఒక క్లిష్ట సమయంలో మనం సమావేశమౌతున్నాము మనమందరము కాంగ్రెసు వాదులము అందుకు మనము గర్వపడుతున్నాము. కాంగ్రెస్‌కు కూడా ఇది గడ్డుదశ. స్వాతంత్ర్యసిద్ధి తర్వాత గడిచిపోయిన 20ఏండ్లలో మనము అనేకపరుకులుపొందాము. మన ఉన్నతి పెరిగినది. మన జాతీయ చాయం వృద్ధి అయినది. మన ప్రజలలో హెచ్చుమంది అక్షరాస్యులైనారు. విద్యాభ్యాసానికి అవకాశాలు అధికంగా విస్తరించినవి. మూడా శిక్షుల మరణాలు తగ్గుముఖం పట్టినవి పగటు ఆయుర్దాయం గణనీయంగా పెరిగింది మన వ్యవసాయం క్రమక్రమంగా ఆధునికరూపం దాల్చుతున్నది. మనపారిశ్రామిక వ్యవస్థ బహుముఖంగా విస్తరిస్తున్నది. ఇతోధికమైన విశ్వాసంతో శక్తిసామర్థ్యాలతో, వస్తుసామగ్రితో మన సాయుధ సేనలు మన పరిపాలనను కాపాడుతున్నవి అయినప్పటికీ దేశంలో అంతా సవ్యంగా, సంతృప్తిగా లేదు. ఇప్పటికన్నా మన సంఎంతో అధ్వాన్నస్థితిలో ఉండినప్పటికన్నా నేడు ఎక్కువ అసంతృప్తి అలముకొనిఉన్నది దీనివల్ల కాంగ్రెస్ స్వయంగా దెబ్బతిన్నది కిందటి సార్వత్రిక ఎన్నికలు. మనం విచారణకు పూనుకొని ఆత్మపరిశోధన చేసుకోవలసిన అగత్యాన్ని తెచ్చిపెట్టినవి. మరొకదఫా మనం దేశ పరిస్థితులను సమీక్షచేసి ఎచ్చట తప్పు దోష పట్టినదీ తెలుసుకొని, ప్రజలలో విశ్వాసపునరుద్ధరణకు. దారిద్ర్యం-నిరుద్యోగం-అనారోగ్యం- నిరక్షరాస్యతల నిర్మూలనకు మనం జరుపుతున్న పోరాటంలో విశ్వాస ప్రపూరితంగా పురోగమించడానికి పాతకాలపు కార్యక్రమాలకు మనప్రజలు కారిపోకుండా ప్రజారంగ ఆశించే సంపూర్ణ స్వేచ్ఛాయుత జీవనాన్ని వారికి సమకూర్చేందుకు తగిన చర్యలను కనిపెట్టడం అవసరం.

గత20ఏండ్లలో కాంగ్రెస్ కేంద్రంలో రాష్ట్రాలలో అధికార పగ్గాలు చేపట్టి దేశం పురోగమించడానికి ఆర్థిక - సాంఘిక రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధనకు గాని నిశ్చయించిగా విజయకలిగింది దేవలం మనం దేవనక్షపి మనవిట్లప్రజలకుగల గౌరవాలను వారి నల్లపేగాక. భారతదేశ రాజకీయాలలో మనపాత్ర ఒక్కటే పెరుకుతగినట్లు మనంమటేత మైన పాత్ర కావడంవల్ల మొదటి మూడు సార్వత్రిక ఎన్నికలలో జనబాహుళ్యం మనన్ని బలపరచి గెలిపించారు ఇతరపార్టీలుకూడా ఉనికిపట్టుటకి అని చాలావరకు కాంగ్రెస్ నుండి చీలిపోయిన శాఖలు ప్రాదేశికంగా కాంగ్రెస్ సిద్ధాంతానికి అనిభిన్నమైనవని కావు

కాని వాస్తవ పారమార్థిక ఎన్నికల మీదట ఎర్పడిన పరిస్థితి విరూప స్వభావాలు గతసదిమూసాలలో అస్థిరంగానే ఉటున్నవి కేవలం 8 రాష్ట్రాలలో మాత్ర కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెల్చుకొని ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలిగింది రాజకీయాలలో ప్రతిపక్షాలనుండి చీలివచ్చిన శక్తులతో కాంగ్రెస్ తన సంఖ్యా బలాన్ని వృద్ధిచేసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది 9. యం కె పార్టీ శాసనసభలో సంపూర్ణమైన మెజారిటి సంపాదించిన ఒక్క మద్రాసు రాష్ట్రంతో మినహా మిగతా రాష్ట్రాలలో వివిధ పార్టీలు కలిసినందువల్ల మెజారిటి లభించడం యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఏర్పాటు చేయబడినవి ఆ తర్వాత కొంతకాలానికి హరియానా. మధ్య ప్రదేశ్ ఉత్తర ప్రదేశ్‌లలో కాంగ్రెస్ శాసనసభ్యులు పార్టీ నుండి పెద్ద యెత్తున చీలిపోవడంవల్ల అచ్చటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమైనవి. హరియానాలో పార్టీల మార్పు అంతుపంటు లేని పద్ధతిగా పర్యవసించింది, అచ్చట క్రమబద్ధమైన సుస్థిర ప్రభుత్వానికి అవకాశం లేకపోయింది. అందువల్ల మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేసి, శాసన సభను కూడా రద్దుచేస్తూ, రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది. పంజాబ్‌లో యునైటెడ్ ముంటి ప్రభుత్వం చీలిపోవడంతో, ఫ్రంట్ మంత్రివర్గం రాజీనామాఇచ్చింది కాంగ్రెస్ మద్దతుతో నేడు అచ్చట మరొక మంత్రివర్గం అధికారంలో ఉన్నది. పశ్చిమ బెంగాల్ లో యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి. కాంగ్రెస్ మద్దతుతోమూడవ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రాజ్యాంగపరంగా అచ్చట ఉత్పన్నమైన క్లిష్ట పరిస్థితి అందరికీ తెలిసినదే.

ఐక్యసంఘటన ప్రభుత్వాల వైఫల్యం

కాంగ్రెస్ ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా అవతరించిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల అనుభవం ఎలా ఉన్నది? సిద్ధాంతం లేక కార్యక్రమానికి సంబంధించిన గట్టిఆధారం పీటీ లేకుండా కేవలం అవకాశపూరితమైన పార్టీల కలయిక ద్వారా ఈ ప్రభుత్వాలు నెలకొన్నవి. ఫ్రంటులోచేరిన రాజకీయ పార్టీలు నాటి ప్రత్యేక ఆస్తిత్వాన్ని అలాగే కాపాడుకొంటూ. మిశ్రమ ప్రభుత్వంగా వ్యవహరించడంలో ప్రతి పార్టీ మంత్రివర్గంలో అంతరంగికమైన ఘర్షణకు దోపతినమీదట రాష్ట్రంలో తనబలాన్ని పెంపొందించుకోవడంపై దృష్టి కలిగిఉన్నది. అతివాద కుడి, ఎడమ సిద్ధాంతాలు కలిగిన రాజకీయ పార్టీల అవకాశవాద సమ్మేళనం, సిద్ధాంతరమైన కారణంవల్ల గాక కేవలం స్వంత లాభంకోసం ప్రభుత్వాలు కూడా పార్టీలమార్పు అను రాజకీయమైన ఆటలో పాల్గొనడానికి బహుళా ప్రోత్సహించి ఉంటుంది ఇది అనేక రాష్ట్రప్రభుత్వాల అస్థిరత్వానికి దోపతీసింది అందువల్ల అనిసహజంగా పాటి మనుగడను గురించి విశేషంగా ఆందోళన చెందడం ప్రారంభించినవి. ఈ అవలక్షణాలన్నీ పరిపాలనలోని బలహీనతలో, దాని అపయోజకత్వంలో పొడగట్టుతున్నవి ఈ పరిస్థితివల అభివృద్ధి కార్యక్రమాలకు మొదటి దెబ్బతగిలి ఆర్థిక పరిస్థితి క్షీణించింది.

సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏదో ఒక ఉమ్మడిసిద్ధాంతం- ఉమ్మడి కార్యక్రమాలు ఆధారంగా పరిమితమైన రాజకీయపార్టీల సంఖ్యతో కనీసం అర్థవంతమైన సమంజసత మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దుకు మెజారిటీపార్టీ ఒకటిలేనిదే. యునైటెడ్ ఫ్రంట్ కాంగ్రెసుప్రభుత్వానికి హేతుబద్ధమైన ప్రత్యామ్నాయ ఏర్పాటు కాదని ఈ పరిణామాలు పాఠం నేర్పుతున్నవి.

కొందరు అభిలషిస్తున్న రీతిగా నేడు కొన్ని రాష్ట్రాలలో నెలకొన్న దురదృష్టకర పరిస్థితి ఇతర రాష్ట్రాలలో కూడా ఏర్పడిన యెడలదేశం నెమకకు మరలడానికి వీలు లేని దశకు చేరుకొని మన ప్రజాస్వామిక వ్యవస్థకు దేశమనుగతకు కూడా ముప్పు ఏర్పడవచ్చు.

ప్రస్తుతమొత్తంపరిస్థితిలోనిసారాంశం ఇది కాదు. కాంగ్రెస్ వ్యతిరేక వైఖరి తప్పని పరిగా. ప్రజాస్వామ్యబద్ధమైనదని కాంగ్రెసుఅనుకూలవైఖరిఎంతమాత్రం ప్రజాస్వామ్య బద్ధమైనదికాదనికొందరు సదుద్దేశపరులు కూడా గట్టిగా ప్రచారం చేసున్నారు ఇది ప్రమాదకరమైన ధోరణి. దీనిలోని గుణవిశేషాలు సంగతి అటు చి. ఇది వి త గొల్పుతున్న వైఖరి కాంగ్రెసు వాదులు వారి పార్టీ నుండి చీలిపోయినప్పు అ చర్యను హర్షించి వారు ప్రజాస్వామ్య సంరక్షకులనిలాటుతున్నారు అ తేకాదు—తరచుగావారికి ముఖ్యమంత్రి పదవిలేదా మంత్రి పదవులు కట్టబెటి సంపిలం కూడా చూపుతున్నారు కాని కాంగ్రెసేతరపార్టీల నుండి లేదా యునైటెడ్ ఫ్రంట్ లోని వర్గాలనుండి ఎవరైనా చీలిపోయిన యెడల వారిచర్య ప్రజాస్వామ్య విరుద్ధమని జాతిని దోహమని అనీతికరమైనదని తగవాడడం జరుగుచున్నది. అనేక సందర్భాలలో అలాంటి చీలికవర్గు దౌర్జన్యానికి గురి చేయుగలరని బెదరించడం కూడా జరిగింది నేడు పశ్చిమ బెంగాల్‌లో నెలకొన్న పరిస్థితి ఈవైఖరిఫలితమే కట్టుదిట్టమైన పాలూహిత దౌర్జన్యంతో అద్భుత రాజ్యాంగ సంబంధమైన సమస్యలను నీడులో పరిష్కరించి చేయడానికి ప్రయత్నాలు జరుగనున్నవి చట్టరీత్యా ప్రస్తుత బెంగాల్ మంత్రివర్గం చెల్లుబడిని గురించి సభాపతి ఇచ్చిన తీర్పుతో. ఈ వ్యవహారాన్ని ఆటో ఇటో తేల్చివేయడానికి శాసనసభకు అవకాశం లేకుండా చేయబడింది పెద్దఎత్తున శాసనోల్లంఘనం జరపాలని ప్రజలను ఉసికొల్పుతున్నారు కాని ఆచరణలో అది సాయుధ తిరుగుబాటుకు పరివేషణ. అచ్చటి పరిస్థితిపై అతివాదకమ్యూనిస్టు పార్టీ ఆధిపత్యం వహిస్తున్నదనే విషయాన్ని లెక్కలోకి తీసుకున్న యెడల, ఆ పరిస్థితి తీవ్రతను పూర్తిగాఊహించుకోవచ్చు యునైటెడ్ ఫ్రంట్

తహసిల్దార్ కార్యాలయం
అర్బన్ తాలూకా హైదరాబాద్

భూమిఅమ్మకం ప్రకటన

దిగువ తెల్పిన ఆస్తులకు నిర్ణయించిన అమ్మకపు ధరకు ఒకే మొత్తంగా కొనుగోలు చేయదలచి ఆసక్తి గల వారి నుండి సీలు కవరులో టెండర్లు కోరుచున్నాము. టెండర్ ఫారం తహసిల్దార్ కార్యాలయం నుండి పని దినాలలో ఉచితంగా పొందగలరు. పూర్తి వివరాలు తహసిల్దార్ కార్యాలయం నోటీసు బోర్డులో అతికించబడినవి. టెండర్ ఫారం తీసుకొనుటకు మరియు టెండర్ దాఖలు చేయుటకు చివరి తేదీ 20-1-1968 తారీఖు సాయంత్రం 5 గంటలు. టెండర్ ఫారం ఖరీదు రూ. 5/- మాత్రమే.

అమ్మకం తేది, 20-1-1968
కాలిదారు పేరు-శ్రీనివాస్ కాశీనాథ్
కాలిస్థలం, 66 674-76

తహసిల్దార్
అర్బన్ తాలూకా, హైదరాబాద్

ప్రకటన

9-1-68 తేదీన ప్రచురించిన యీ కార్యాలయపు లెడ్జర్ పోయినదనుకుని అనుగుణంగా ఇచ్చిన మూలధనం తిప్పుతేయు నదేమనగా పెడరకు తమ రేటు పెర్కొనదలచినారు కేండర్లు పెట దిగువ తెల్పిన వివరాలు ఇతరులు పని వత్తెకు తెలియేడల ఇచ్చి దర్శనిరాకరించ బడును

1. ఫారమ్స్, కంపెనీ లిమిటెడ్, ప్రకారం మీ కంపెనీ రిజిస్ట్రీయవున్న యెడల రిజిస్టర్డ్ సర్టిఫికెట్ యొక్క సర్టిఫైడ్ కాపీ జతపరుచవలెను

2. మీ కంపెనీస్థాయి (పబ్లిక్/ప్రైవేటు/పార్టనర్ షిప్/లిమిటెడ్ కంపెనీ)

3. గత 2 సంవత్సరాలలో రిజిస్టరైన ఇన్కంటాక్స్ వివరాలు. 1965-66, 1966-67

4. ఇన్కంటాక్స్ కి యజమాని సర్టిఫికెట్ జతపరుచవలెను

5. ఇన్కంటాక్స్ సర్టిఫికెట్ లేని యెడల రు: 5,000/- వరకు పాలసీ పెట్టి సర్టిఫికెట్ పంపవలెను.

6. పోర్టులలో పనియున్న కాంట్రాక్టులు వున్న యెడల వాటి అడ్రసు మరియు ఫోన్ నెంబరు తెల్పవలెను.

7. రాష్ట్రంలోని ఏయికర డి. సి. ఎమ్. ఎస్ తరపున వైజాగ్ కెమికల్ వర్క్స్ లైసెన్స్ కన్వయిన్ మెంటు తృప్తికరంగా నిర్వహించుయున్న యెడల అట్టి రుజువు ఉంటే పంపవలెను

8. కేవలం సర్టిఫికెట్ కు డి. సి. ఎమ్ కు మాత్రమే ఏవిధంగా సైకిల్ తెల్పి చదవలెను?

9. ఆర్డర్ పైన ఏ తేదీలో మీరు సరఫరా చేయుచున్నారు

10. పరిశీలనకు మీకు వచ్చినవిధంగా ఏయితర వివరాలైన కోర్కొనవచ్చును

ఎ. దామోదర్ రెడ్డి
బి.ఎ హెచ్.డి.సి
స్పెషల్ ఆఫీసర్
డి.ఎల్.సి.ఎమ్.ఎస్-
మహబూబ్‌నగర్

డి అజంజాహిమిల్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు
159, గన్‌ఫౌండ్రి రోడ్డు
హైదరాబాదు
1956 సం॥ కంపెనీలచట్టము యొక్క 640 B సెక్షను ప్రకారము

ప్రకటన

శ్రీ ఎస్.ఎల్.చంద్ బి.ఎ బి.ఎస్.సి గారిని కంపెనీ మేనేజింగు డైరెక్టరుగా 1967వ సంవత్సరం డిసెంబర్ ముప్పై ఒకటవ తేదీనుండి ఒక సంవత్సరమునకు మరల నియమించుటకు గాను. కేంద్ర ప్రభుత్వ అంగీకారమునకు 1956 వ సంవత్సరపు కంపెనీల చట్టము యొక్క 269 సెక్షను ప్రకారముదరఖాస్తుచేయబడుచున్నదని ఇందు మూలాన గానదరు అజంజాహిమిల్స్ లిమిటెడ్ సభ్యులందరికి తెలియ జేయడమైనది.

సం॥ ఇజె తారాపోర్
కార్యదర్శి
డి అజంజాహిమిల్స్ లిమిటెడ్
హైదరాబాదు.
8-1-1968.

మీరు బలహీనత కలిగియున్నారా,

